# కాంగ్రెస్ కమిటీ కృష్ణాజిల్లా అధ్యక్షులుగా గొల్లు కృష్ణ



2

18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 13 సెప్టెంబర్ 2024 పేజీలు 8

## సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



వివరాలు 4,5లో

# సహాయంగా నిలవాలి

**వరద బాధితులను ఆదుకోవాలి**

**ప్రాణం అరచేతిలో పట్టుకొని బయటపడ్డారు**

**ఏపీ ఎన్జీజీఓస్ రాష్ట్ర అధ్యక్షులు కెవి శివారెడ్డి**




**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** అకాల వర్షాల కారణంగా ముంపుకు గురై తినటానికి తిండి కట్టుకోవడానికి బట్ట కూడా లేకుండా నష్టపోయినా వరద బాధితులకు ప్రతిఒక్కరు సహాయంగా నిలవాలని ఏపీ ఎన్జీజీఓస్ రాష్ట్ర అధ్యక్షులు కెవి శివారెడ్డి అన్నారు. స్థానిక చిట్టినగర్ లోని కలరా హాస్పిటల్ సమీపంలో గల వియంసి కాలనీలో గురువారంనాడు ఏపీ ఎన్జీజీఓస్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా ఏపీ ఎన్జీజీఓస్ సంఘం తరుపున వరద ముంపుకు గురైన కుటుంబాలకు ఎన్జీజీఓస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెవి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తమ నాయుడు చేతుల మీదగా దుప్పట్లు టవర్స్,లుంగీ, చీరతో కూడిన వస్త్రాల కిట్‌ను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కెవి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తమ నాయుడు మాట్లాడుతూ ఈ విపత్తు కారణంగా అనేక నిరుపేద కుటుంబాలు నిరాశ్రయులయ్యాయన్నారు. బ్రతికి బయటపడితే చాలురా దేవుడా అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయటపడ్డారని ఆయన గుర్తుచేశారు. ఆర్థికంగా చాలా నష్టానికి గురయ్యారన్నారు. ఇటువంటి కష్ట కాలంలో బాధిత కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని, తోటి మనుషుల పట్ల మానవత్వంతో స్వచ్ఛందంగా సహకారాలు అందించాలని ఆయన కోరారు. వరద బాధిత కుటుంబాలకు అండగా ఇప్పటికే ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల పక్షాన ఒక రోజు బేసిక్ పే సుమారు 120 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించడానికి అంగీకారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు తెలియజెయ్యడం జరిగిందని ఆయన అన్నారు.. మిగతా 2లో



## నష్టపోయిన రైతులందరినీ ఆదుకుంటాం

**ముప్పు గురైన పంట పొలాలను పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యే**

**నందిగామ, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామంలో వరద ముంపునకు గురైన పంట పొలాలను ఎం.పి. కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యలు పరిశీలించారు. నీట మునిగిన పంటల గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగతా 2లో...

# అల్లర్లు సృష్టిస్తే సహించేది లేదు

**ఏ కార్యక్రమాలు తలపెట్టిన ముందుగా సమాచారం ఇవ్వాలి : పోలీసుల కవాతులో నందిగామ డివిజన్ ఏసీపీ రవికిరణ్**





**పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్ :** మండలంలోని నవాబుపేట గ్రామంలో పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఉత్తర్వుల మేరకు డీసీపీ రూరల్ మహేశ్వర రాజు నేతృత్వంలో నందిగామ డివిజన్ ఏసీపీ రవికిరణ్ సమక్షంలో పెనుగంచిప్రోలు ఎస్ఐ అర్జున్ ఆధ్వర్యంలో గ్రామంలో అల్లర్లు దృష్ట్యా సమస్యాత్మక ప్రదేశాలు గుర్తించి పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్బంగా నందిగామ డివిజన్ ఏసీపీ రవికిరణ్ పలువురు పెద్దలను, నాయకులను కలవడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన, అల్లర్లు సృష్టించిన, కవ్వింపు చర్యలకు పాల్పడిన, ఇద్దరు ముగ్గురు కంటే ఎక్కువ జనాభా గుమికూడిన, సందర్భంగా లేకుండా రాత్రి సమయంలో గ్రామంలో పర్యటించిన సహించేది లేదన్నారు. అలాంటి విషయాలు మా దృష్టికి వస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం ఉండేలా గ్రామ నాయకులు, పెద్దలు చూసుకోవాలన్నారు. పెనుగంచిప్రోలు ఎస్ఐ అర్జున్ మాట్లాడుతూ గ్రామంలో సమస్యాత్మకంగా గుర్తించిన ప్రదేశాలుగా జరిగే కార్యక్రమాలకు ముందుగా స్టేషన్ ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)



## నష్టపోయిన రైతులందరినీ

# ఆదుకుంటాం



ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ నష్టపోయిన రైతులందరినీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదుకుంటారని అన్నారు. బురద రాజకీయం చేస్తున్న జగన్ కి ఈ సారి ఆ 11 సీట్ల కూడా ఇవ్వటానికి ప్రజలు సిద్ధంగా లేరని తెలిపారు. చేవిటికల్లు గ్రామంలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం నష్టపోయిన రైతన్నను, వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోగంటి బాబు, వివిధ హోదాలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మృతి తీరని లోటు

**గన్నవరం, ఆగస్టు 12, మేజర్ న్యూస్ :** సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆకస్మిక మరణం పేదలకు తీరనిలోటని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల యార్లగడ్డ వెంకట్రావు సంతాపం వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో సీతారాం అత్యంత గౌరవనీయ వ్యక్తి అని అభివర్ణించారు. కమ్యూనిస్టు పార్టీకి, దేశానికి, ఎంతో సేవ చేసిన ఏచూరి పేదల సమస్యల పరిష్కారం కోసం జరిగిన పలు ఉద్యమాలకు నాయకత్వం వహించారని, ఆయన మృతి బాధాకరమన్నారు. ఏచూరి 1975 ఎమర్జెన్సీ సమయంలో అరెస్టు అయ్యారని గుర్తు చేశారు. సామాజిక కార్యకర్త గా, కాలమిస్ట్ గా గుర్తింపు పొందిన ఏచూరి..పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారన్నారు. అధికారం రాదని తెలిసినా కడవరకు సిపిఎం పార్టీలోనే కొనసాగిన ఆయన నేటి తరం నాయకులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజా ఉద్యమాలకే తన జీవితాన్ని అంకితం చేసిన మహా యోధుడు సీతారాం ఏచూరి అన్నారు. సీతారాం ఏచూరి ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే యార్లగడ్డ దైవాన్ని ప్రార్థించారు.

# కాంగ్రెస్ కమిటీ కృష్ణాజిల్లా అధ్యక్షులుగా గొల్లు కృష్ణ

**నియామక పత్రం అందించిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి**





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన గొల్లుకృష్ణ గురువారం పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గొల్లు కృష్ణ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఉంచిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి గ్రామస్థాయి నుండి బలోపేతం చేయుటకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా వివిధ పదవులు నిర్వహించి ఈరోజు జిల్లా పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తించడం సంతోషంగా ఉందని మచిలీపట్నం కేంద్రంగా కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెడతానని అన్నారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్ర రావు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనేకుల మురళీమోహన్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. గొల్లు కృష్ణ నియామకం పట్ల పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలిశల సుబ్రహ్మణ్యం బందరు పార్టీ నాయకులు అబ్దుల్ మతిన్, జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

**గొల్లు కృష్ణ రాజకీయ ప్రస్థానం :** ఈయన కృష్ణా జిల్లా, గన్నవరం నియోజకవర్గం అంపాపురం శివారు ఏ.సీతారామపురం గ్రామం నుండి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డితో అత్యంత సన్నిహితుడుగా సుదీర్ఘ కాలంగా క్రమశిక్షణ గల కాంగ్రెస్ కార్యకర్తగా మంచి పేరున్న నేతగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ కార్పొరేషన్, డైరెక్టర్ గా, ఇన్చార్జి చైర్మన్ గా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ టెక్స్ టైల్, హ్యాండ్ లూమ్ బోర్డు మెంబర్ గా, ఆంధ్ర ప్రదేశ్ పీసీసీ కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడుగా వివిధ హోదాల్లో పని చేశారు. ప్రస్తుతం పిసిసి డేలిగేట్, ఎఐసిసి మెంబర్ గా ఉన్నారు. 2019, 2024 సార్వత్రిక ఎన్నికల్లో మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసియున్న గొల్లు కృష్ణ నియామకం పట్ల పార్టీ శ్రేణులు, పలువురు హర్షం వ్యక్తంచేసి అభినందనలు తెలియజేశారు.

# సహాయంగా నిలవాలి

(మొదటిపేజీ తరువాయి)



కోవిడ్ సమయంలో కూడా భాదితులకు అండగా ఏపీ ఎన్జీజీఓస్ సంఘం నిలబడిందన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎ విద్యా సాగర్ మాట్లాడుతూ ఆపద సమయంలో ప్రజలకు అండగా నేనున్నా అంటూ రాత్రిపగళ్ళు తేడాలేకుండా వరద నీటిలోనే తిరుగుతూ వరదల్లో చిక్కుకున్న భాదితులకు స్వయంగా పలకరిస్తూ, పరిస్థితులను తెలుసుకుంటూ జిల్లా అధికారయంత్రాంగాన్ని అప్రమిత్తం చేసి భాదితులకు కావాల్సిన సహాయచర్యలు చేపట్టడం, సురక్షిత ప్రాంతాలకు చేరవేయడం ఆహారంతో పాటుగా నిత్యవసర వస్తువులను ప్రతి కుటుంబానికి అందజేసే విధంగా చర్యలు చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటూ సకాలంలో సహాయ చర్యలు చేపట్టడం వలన పెద్దగా ప్రాణ నష్టం జరగకుండా కాపాడుకోగలిగామని అన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా వదిలి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే ముఖ్యమంత్రి ఉంటూ ఎప్పటికప్పుడు వరద పరిస్థితులను తెలుసుకుంటూ, పరిస్థితులు మెరుగయ్యేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేశారని ఆయన కొనియాడారు. వరద ముంపుకు గురైనటువంటి బాధ్యతలను రక్షించే దానిలో ఆరోగ్యశాఖ మునిసిపాలిటీ అగ్నిమాపకదళం అలాగే వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్నటువంటి ఉద్యోగులు అధికారులు కూడా ఆలు పెరగకుండా పని చేశారన్నారు. వరద సమయంలో అందరూ కలిసికట్టుగా కృషి చేయడం వలనే ఈనాడు యధాస్థితికి మరల రాగలిగామన్నారు. బాధిత కుటుంబాలకు ప్రతి ఒక్కరూ తమవంతు సహాయంను అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీజీఓస్ రాష్ట్ర సంఘం నాయకులు వి దస్తగిరి రెడ్డి, డివి రమణ, ఎ రంగారావు, కె జగదీష్, యం వి కృష్ణ రెడ్డి, యం రాజ్యలక్ష్మి, విశాఖపట్నం జిల్లా ఎన్జీజీఓస్ అధ్యక్షులు ఈశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా నాయకులు డి సత్యనారాయణ రెడ్డి, పి రమేష్, యం.రాజుబాబు, బి సతీష్, నగరశాఖ నాయకులు షైక్ నజీరుద్దీన్, రాజశేఖర్, మధుసూదనరావు, శ్రీనివాసరావు, శివ శంకర్, ఉన్నారు.

# రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుపై కసరత్తు

**గ్రామాల్లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఏర్పాటుకు ప్రోత్సాహం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**

**విజయవాడ, ఆగస్టు 12, మేజర్ న్యూస్ :** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ, ఆహార శుద్ధి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ శాఖల్లో ఉన్న పరిస్థితులపై రివ్యూ చేసి...పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఉపాధి కల్పనలో కీలకమైన ఎంఎస్ఎంఈ ల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి..వాటికి చేయూతను ఇస్తుందని సిఎం అన్నారు. ప్రభుత్వం నుంచి తగు ప్రోత్సాహం అందిస్తే ఈ రంగం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని సిఎం అన్నారు. అనేక సవాళ్లతో దెబ్బతిన్న ఈ రంగాన్ని సరికొత్త విధానాల ద్వారా మళ్లీ గాడిన పెడతామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులను త్వరతిగతిన పూర్తి చేసి...వసతులు, సౌకర్యాలు కల్పించి పరిశ్రలమ ఏర్పాటును వేగవంతం చేస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లో రైతుల భాగస్వామ్యంతో వారే ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసుకునే అంశంపై కసరత్తు చేయాలని సిఎం అన్నారు. భూములు కలిగిన రైతులు, ప్రైవేటు భాగస్వామ్యంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం పార్క్ లు ఏర్పాటుచేసుకునే విధానాన్ని అమల్లోకి తేవాలని సూచించారు. రాజధానిలో ఎలాగైతే రైతు భాగస్వామ్యంతో వారికి లబ్ది చేకూర్చామో...అదే తరహా విధానాన్ని ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటులోను అవలంభించాలన్నారు. పూణె వంటి చోట్ల ఇలాంటి విధానం అమల్లో ఉందని అధికారులు చెప్పగా.... అలాంటి విధానాలను పరిశీలించి రాష్ట్రంలో మెరుగ్గా అమలు చేయాలని సిఎం అధికారులకు సూచించారు. పరిశ్రమల ఏర్పాటులో అర్థంలేని నిబంధనలు తొలగించాలని, సులభంగా అనుమతులు ఇవ్వాలని సిఎం అదేశించారు. నిర్ధేశించిన సమయంలో పరిశ్రమల ఏర్పాటుకు ఏ అధికారి అయినా, విభాగం అయినా అనుమతి ఇవ్వకపోతే....ఆటోమేటిక్ గా అనుమతులు పొందే విధానాన్ని అమల్లోకి తేవాలన్నారు. ప్యాకింగ్, డిజిటల్ కామర్స్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే.....చిన్న పరిశ్రమల ఉత్పత్తులకు డిమాండ్ లభిస్తుందని అన్నారు. డ్వాక్రా సంఘాల వంటి వాటిని ఎంఎస్ఎంఇలతో అనుసంధానం చేయాలని...వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న పరిశ్రమల ఇన్సెంటివ్స్ ను ఇవ్వాల్సిన అవసరం ఉందని...దానిపై కసరత్తు చేయాలని అధికారులకు సూచించారు. సాంకేతికత ద్వారా ఉత్పత్తి సామర్థ్యం పెంచేలా



అధికారులు కార్యచరణ అమలు చేయాలన్నారు. ఆటోనగర్లను మోడ్రనైజేషన్ చేయాలని, ఎలక్ట్రిక్ వెహికిల్స్‌కు సర్వీస్ అందించే విధంగా నైపుణ్యం పెంచాలని సిఎం అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 7 క్లస్టర్లను పూర్తి చెయ్యాలన్నారు. ఎంఎస్ఎంఈకి క్రెడిట్ గ్యారెంటీకి రూ. 100 కోట్లు కేటాయిస్తామని సిఎం తెలిపారు. విశ్వకర్మవంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వ్యాపారులకు రుణాలు, ప్రోత్సాహకాలు, ట్రైనింగ్ అందేలా చూడాలని అన్నారు.

**ఆహార శుద్ధి పరిశ్రమకు రాష్ట్రంలో అపార అవకాశాలు**

రాష్ట్రంలో ఆహారశుద్ధి రంగంపై సిఎం సమీక్ష చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ కు రాష్ట్రంలో అపార అవకాశాలు, అనువైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. హార్టికల్చర్, ఆక్వా కల్చర్ ఉత్తత్తులకు...ఆహార శుద్ధి పరిశ్రమ ద్వారా ఆదాయాలు పెరుగుతాయని సిఎం అన్నారు. రైతులు తాము పండించే పంటలకు వాళ్లే వాల్యూ ఎడిషన్ ఇచ్చుకునే పరిస్థితి కల్పించే విధంగా పాలసీ తీసుకురావాలని సిఎం అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని....వాటిని ప్రోత్సహించాలని సిఎం అన్నారు. ఆయా ప్రాంతాల్లో పండే టమాటా, మ్యాంగో, మిరప, పసుపు, ఆక్వా ఉత్పత్తులకు అక్కడే ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఎంఎస్ఎంఈలతో అనుసంధానం చేసి గ్రామాల్లో ప్రోత్సాహం ఇచ్చే విధంగా విధానాలు తీసుకురావాలని సిఎం అధికారులకు సూచించారు. సమీక్షలో మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆదివారంహంగామా! భోళా శంకర్, మేఘసందేశం-పడమటిసంధ్యారాగం మహాసంగమం, డ్రామాజూనియర్స్ సీజన్ 7 గ్రాండ్ ఫినాలే పార్ట్ 1.. మీ జీ తెలుగులో మాత్రమే!




**విజయవాడ, సెప్టెంబరు 12, మేజర్ న్యూస్ :** తెలుగుప్రేక్షకులకు ఇరవై నాలుగు గంటలు నాన్స్టాప్ వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారంమరిన్ని ప్రత్యేక కార్యక్రమాలతో అలరించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకున్న మెగా సినిమా 'భోళా శంకర్' ను వరల్డ్ప్రీమియర్ గా ఈ ఆదివారం అందిస్తోంది. అంతేకాదు చిన్న పిల్లల్లోని టాలెంట్నిప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు చూపే సక్సెస్ఫుల్ రియాలిటీ షో డ్రామాజూనియర్స్ సీజన్ 7 తుది అంకానికి చేరుకుంది. ఆలోచింపజేసే స్కిట్స్, చిచ్చర పిడుగుల ప్రదర్శనతో ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన డ్రామా జూనియర్స్సీజన్ 7 గ్రాండ్ ఫినాలే రెండు భాగాలుగా ప్రసారం కానుంది. మెగాస్టార్ చిరంజీవి, తమన్నా, కీర్తి సురేష్ నటించిన భోళా శంకర్ సెప్టెంబర్ 15, ఆదివారం మధ్యాహ్నం 2:30 గంటలకు, డ్రామా జూనియర్స్ సీజన్ 7 గ్రాండ్ ఫినాలేపార్ట్ 1 రాత్రి 9గంటలకు, జీతెలుగులో మాత్రమే. జీ తెలుగు అందిస్తున్న ఆదివారం హంగామా మెగాస్టార్ మెగామూవీ భోళా శంకర్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్తో ప్రారంభం కానుంది. ఈ సినిమా కథశంకర్(చిరంజీవి) అనే టాక్సీ డ్రైవర్, అతని చెల్లెలుమహాలక్ష్మి(కీర్తి సురేష్) పాత్రలే ప్రధానంగా సాగుతుంది. చెల్లెలు చదువు కోసంశంకర్ కోల్కతాకు చేరుకుంటాడు. ఈ నేపథ్యంలో అలెక్స్ (తరుణ్ అరోరా) నేతృత్వంలోనిమాఫియా ముఠా నగరంలోని అమ్మాయిలను కిడ్నాప్ చేస్తుండటంతో శంకర్ ఆ కిడ్నాప్ లలో ఒకదాన్నిపరిష్కరించడంలో సహాయం చేస్తాడు. దాంతో అలెక్స్ శంకర్ పై పగపడతాడు. ఆ తర్వాత ఏం జరిగింది? శంకర్ ను అలెక్స్ చంపాడా? అసలు ఎవరీశంకర్? అతనిగతం ఏమిటి? ఈప్రశ్నలన్నింటికీ సమాధానం కావాలంటే జీ తెలుగులో ఈ ఆదివారం మధ్యాహ్నం 02.30గంటలకు ప్రసారమయ్యే భోళా శంకర్ సినిమా చూసేయండి. ఇక, ఆదివారం వినోదాన్నికొనసాగిస్తూ జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 7గ్రాండ్ ఫినాలే పార్ట్ 1ను రాత్రి 9 గంటలకు ప్రసారం చేయనుంది. ఏడు సీజన్లతో ఏళ్ల తరబడి అందరి హృదయాలను గెలుచుకున్న పాపులర్ కిడ్స్ రియాలిటీ షోతుది అంకానికి చేరుకుంది. శ్రీరామ్ వెంకట్ యాంకర్గా వ్యవహరించిన ఈ కార్యక్రమానికిప్రీతి శర్మ, సౌందర్యమెంటర్లుగా వ్యవహరించారు. ఇక, ఈ సీజన్కి సినీ ప్రముఖులుపూర్ణ, బలగం వేణు, జయప్రదన్యాయ నిర్ణేతలుగా వ్యవహరించగా ప్రతిభావంతులైన చిన్నారులు ఈ సీజన్ ఆద్యంతంఆకట్టుకునే ప్రదర్శనలతో అలరించారు. ఈ గ్రాండ్ ఫినాలే పార్ట్ 1 ఎపిసోడ్ కూడాయాంకర్, జడ్జీలు, కంటెస్టెంట్లగ్రాండ్ ఎంట్రీతోపాటు ఎన్నో అద్భుతమైన స్కిట్లతో ప్రేక్షకులను విశేషంగాఆకట్టుకోనుంది. అంతేకాదు ఈ గ్రాండ్ ఫినాలేకి ముఖ్య అతిథిగా లవర్ బాయ్తరుణ్ హాజరై విజేతలను ప్రకటించనున్నారు. మొదటిసారి బుల్లితెరపై తరుణ్ ఎంట్రీతో ఈగ్రాండ్ ఫినాలే ఎపిసోడ్ మరింత ప్రత్యేకంగా ప్రేక్షకులను అలరించనుంది. గ్రాండ్ఫినాలేలో భాగంగా తరుణ్, విక్టరీ వెంకటేష్ లపై స్పెషల్ స్కిట్స్, కూతురులక్ష్యాన్ని చేరుకోవడంలో తల్లిదండ్రులు పడే కష్టాలపై చేసే స్కిట్ ప్రేక్షకులనుకంటతడి పెట్టిస్తాయి. అన్ని భావోద్వేగాలమధ్య గణేష్ పండుగ గురించి ఫన్నీ స్కిట్స్, టైమ్ ట్రావెల్ ఎక్స్పీరియన్స్కిట్స్ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తాయి. ఈ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్ సెప్టెంబర్15న మొదటిభాగం, సెప్టెంబర్22నరాత్రి 9గంటలకు రెండవ భాగం ప్రసారం కానుంది. జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 7టైటిల్ ఎవరు గెలుచుకున్నారో తెలుసుకోవాలంటే ఈ ఆదివారం, వచ్చేఆదివారం ఎపిసోడ్స్ తప్పకుండా చూడాల్సిందే. అంతేకాదు మీ అభిమాన సీరియల్స్ మేఘసందేశం, పడమటిసంధ్య రాగం ప్రత్యేక ఎపిసోడ్ మహాసంగమం సెప్టెంబర్ 14, 15 తేదీల్లోరాత్రి 7.30గంటలకు ప్రసారం కానుంది. రెండు సీరియల్స్కు చెందిన నటీనటులు వినాయక చవితిఉత్సవాలను ఘనంగా జరుపుకోనున్నారు. జీ తెలుగు అందిస్తున్న ఈ వారాంతం వినోదాన్నిమీరు మిస్ కాకుండా చూసేయండి!

# బాధితులందరినీ అన్ని విధాలా ఆదుకుంటాం

## అర్హులైన వారందరికీ నష్టపరిహారం అందించేలా కృషి చేస్తా

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** గతంలో ఎన్నో వరదలను చూశామని కాని ఈసారి వరదలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చెప్పారు. అయితే బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అధికార యంత్రాంగం అహర్నిశలు పనిచేసి సహాయ చర్యలు కొనసాగిస్తోందని ఆమె పేర్కొన్నారు. గురువారం నాడు నందిగామ మండలంలోని కంచల, అంబారుపేట, ఐతవరం గ్రామాల్లో అధికారులు, కూటమి నేతలతో కలసి పర్యటించారు. ఈ క్రమంలో సౌమ్య మాట్లాడుతూ ఇంతటి విపత్తులో బాధితులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందన్నారు. చంద్రబాబు ఈ వయసులోనూ ప్రజల కోసం ఎంతో శ్రమిస్తున్నారని, బాధితులకు అన్ని విధాలా సహాయక చర్యలు అందేలా ఆదేశాలు ఇస్తున్నారని అన్నారు. వరద బాధితులకు 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, లీటరు వంట నూనె, కిలో పంచదార, 2 కిలోల ఉల్లి పాయలు, 2 కిలోల బంగాళా దుంపలను రెండు సంచుల్లో వేసి పంపిణీ చేస్తున్నామన్నారు. కంచల గ్రామంలో స్వయంగా సరుకులను పంపిణీ చేసారు. ప్రతి ఇంటికి నిత్యావసర సరుకుల పంపిణీ 100 శాతం జరిగేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశాము. వరి రైతులు పెద్ద మొత్తంలో నష్టపోయారని ప్రతి రైతుకు నూరుశాతం నష్టపరిహారం అందజేస్తామని తెలిపారు. కంచల చెరువుకు గండి, మెయిన్ రోడ్డుపై గండి పడటం వల్ల ఎటు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని, భారీ వరదలొచ్చిన ప్రతిసారీ అంబారుపేట-ఐతవరం వద్ద జాతీయ రహదారి బ్లాక్ అవుతుందని దీనికి శాశ్విత పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలో జాతీయ రహదారి ఆరులైన్లుగా విస్తరణ చెందుతున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో ఒక బ్రిడ్జి ప్రతిపాదన తీసుకుని చర్యలు చేపట్టనున్నట్లు తంగిరాల సౌమ్య స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీంద్ర, ఎమ్మార్వో సురేష్, కమిషనర్ రమణ బాబు, వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే మూడేళ్లలో 30-40 శాతం సీఏజీఆర్ లక్ష్యంగా టాలీ

**విజయవాడ, సెప్టెంబరు 12, మేజర్ న్యూస్ :** టాలీ సేవల సూట్ను మరింత మెరుగుపరుస్తూ, టాలీ సొల్యూషన్స్ ప్రపంచవ్యాప్తంగా సరికొత్త టాలీ ప్రైమ్ 5.0ని విడుదల చేసినట్లు వెల్లడించింది. వ్యాపార నిర్వహణ సాఫ్ట్వేర్ను అందించే ప్రముఖ సాంకేతిక సంస్థ, టాలీ ఇప్పుడు ఏపిఐ ఆధారిత పన్ను ఫైలింగ్తో కనెక్ట్ చేయబడిన సేవల్లో కొత్త నమూనాను తీసుకువస్తుంది. మిడ్-మాస్ సెగ్మెంట్ కోసం వ్యాపార కార్యకలాపాలను మెరుగుపరచాలనే కంపెనీ లక్ష్యానికి అనుగుణంగా ఈ ఆవిష్కరణ ఉంది. వచ్చే మూడేళ్లలో 30-40 శాతం సీఏజీఆర్ వృద్ధిని దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత వినియోగదారుల సంఖ్య 2.5 మిలియన్లను 50 శాతానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు టాలీ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ తేజస్ గోయెంకా తెలిపారు.

## మిర్చి, ఎస్బీఐ లైఫ్ 'బీ స్పెల్బౌండ్' ఆవిష్కరణ




**విజయవాడ, సెప్టెంబరు 12, మేజర్ న్యూస్ :** ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, మిర్చి సంయుక్తంగా 14వ ఎస్బీఐ లైఫ్ స్పెల్ బీ 2024 ఎడిషన్ 'బీ స్పెల్బౌండ్'ను ఆవిష్కరించాయి. స్పెల్ అనేక సంవత్సరాలుగా ప్రతిభావంతులైన భారత యువతను తీర్చిదిద్దే, వెలుగులోకి తెచ్చే వేదికగా నిలుస్తోంది. 30 నగరాలు, 500 పైగా పాఠశాలల వ్యాప్తంగా 14వ విడత కాంపిటీషన్ నిర్వహించబడుతుంది. ఇందులో మూడు లక్షల మంది పైగా విద్యార్థులు పాల్గొనున్నారు. దేశవ్యాప్తంగా టాప్ 50 మంది విద్యార్థులు నేషనల్ ఫినాలేకి అర్హత పొందుతారు. విజేతగా నిల్చినవారు 'స్పెల్ మాస్టర్ ఆఫ్ ఇండియా 2024' కిరీటాన్ని దక్కించుకుంటారు. ప్రతిష్టాత్మక గుర్తింపుతో పాటు విజేతకు ఒక లక్ష రూపాయల గ్రాండ్ ప్రైజ్, హాంకాంగ్లోని డిస్నీల్యాండ్ను సందర్శించే అవకాశం లభిస్తుంది.

## నమ్మశక్యం కాని ధరలతో టాటా మోటార్స్ ఫెస్టివల్ ఆఫ్ కార్స్




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారత దేశపు ప్రముఖ ఆటోమోటివ్ తయారీదారు టాటా మోటార్స్, ఈ పండుగ సీజన్ కోసం అద్భుతమైన ఆఫర్లతో 'ఫెస్టివల్ ఆఫ్ కార్స్'ను ప్రారంభించింది. కస్టమర్లు గరిష్టంగా రూ. 2.05 లక్షల వరకు ప్రయోజనాలను పొందవచ్చు, దానితో పాటు అనేక ప్రసిద్ధ కార్లు, ఎస్యూవీల కోసం మునుపెన్నడూ చూడని ధరలను పొందవచ్చు. అక్టోబర్ 31 వరకు పరిమిత కాలానికి ప్రత్యేకమైన, పండుగ ఆఫర్లు అందుబాటులో ఉంటాయని టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ వివేక్ శ్రీవత్స తెలిపారు.

## రోజువారీ ఆహారంలో బాదం ప్రాముఖ్యత



**విజయవాడ మేజర్ న్యూస్ :** సరైన పోషకాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి, సెప్టెంబర్ నెలను జాతీయ పోషకాహార మాసాన్ని జరుపుకుంటున్నాం. బాదం పప్పులో విటమిన్ ఈ, మెగ్నీషియం, ప్రోటీన్, జింక్, పొటాషియం, డైటరీ ఫైబర్ వంటి 15 ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఐసిఎంఆర్, ఎన్ఐఎన్ ఇటీవల విడుదల చేసిన ఆహార మార్గదర్శకాల ప్రకారం, మంచి ఆరోగ్యం కోసం ప్రతిరోజూ తినడానికి బాదంను ఒక గింజగా గుర్తించింది. బాదం పప్పును ప్రతిరోజూ తినడం వల్ల బరువును నిర్వహించడం, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం వంటి వివిధ ఆరోగ్య ప్రయోజనాల్లో సహాయపడుతుంది.








# సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో బుడమేరు వరదల నుండి విజయవాడ నగరం సత్వరంగా కోలుకుంటున్నందుకు, సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ నగరంలో ఇటీవల వచ్చిన బుడమేరు వరదలను, విజయవాడ నగరపాలక సంస్థ దిగ్విజయంగా వరద ప్రభావం నుండి బయటపడింది. వచ్చిన వరద ఉధృతి ఎక్కువైనప్పటికీ, దాని ప్రభావం విపరీతంగా ఉన్నప్పటికీ, తక్కువ సమయంలో వరద ప్రభావాన్ని కమిషనర్ అధిగమించామన్నారు. ఆగష్టు 31, 2024 న, విజయవాడలో అధిక వర్షపాతం నమోదైయింది. వెంటనే బుడమేరు కాలువలో వరదలు గణనీయంగా పెరిగాయి. ఈ హెచ్చరికను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ముందుగానే బుడమేరు పరివాహక ప్రాంతాలలో, లోతట్టు ప్రాంతాలలో( రామలింగేశ్వర నగర్ ) ఉన్న ప్రజలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. బుడమేరు ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా పరిశీలిస్తూ, బుడమేరు పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను వెంటనే పునరావస కేంద్రాలకు విజయవాడ నగరపాలక సంస్థ వారు తరలించారు. 60,000 క్యూసెక్కులతో బుడమేరు నీరు విజయవాడ నగరాన్ని జలమయం చేసింది. సర్కిల్ వన్ పరిధిలోని హెచ్ బి కాలనీ, లేబర్ కాలనీ, క్రాంబే రోడ్, హరిజనవాడ, నిజాంపేట్, జండా చెట్టు, వించిపేట, కొత్తపేట, జోజీ నగర్, ఊర్మిళా నగర్, పాత రాజేశ్వరి పేట, మిల్క్ ఫ్యాక్టరీ, కంసాలిపేట, సర్కిల్ 2 పరిధిలోని ఇందిరానగర్ కాలనీ, నందమూరి నగర్, రామకృష్ణాపురం, వుడా కాలనీ, కొత్త రాజరాజేశ్వరి పేట, ఆంధ్రప్రభ కాలనీ, మధ్యకట్ట, ఎంబిఎస్ నగర్, లూనా సెంటర్, అజిత్ సింగ్ నగర్, నందమూరి నగర్, సుబ్బరాజు నగర్, దేవీనగర్, పటేల్ నగర్, గుణదల ప్రాంతాలలోబుడమేరు వరద ప్రభావం చూపించగా, సర్కిల్ 3 పరిధిలోని సాయిరాం కట్ పీసెస్ రోడ్, భూపేష్ గుప్తా నగర్, తారకరామ నగర్, రాణి గారి తోట, రణదీవ్ నగర్, రామలింగేశ్వర నగర్, దోబికాన ఆపోజిట్ ఆర్టీసీ బస్ డిపో కృష్ణలంక, ప్రాంతాలలో మరోవైపు కృష్ణ నది ప్రవాహం పెరుగుతూ వచ్చి సర్కిల్ 3 పరిధిలో ఉన్న ఈ ప్రాంతాలలో వరద నీరు చేరుకుంది. దీనితో విజయవాడ నగరపాలక సంస్థకు ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి, దాదాపు 60% కి పైగా కార్మికులు వరద ప్రభావిత ప్రాంతాలలో ఉండిపోవుటము, విజయవాడ సగం నగరం దాదాపు వరదల్లో ఉండటం, 64 వార్డులలో 32 వార్డులు వరద ప్రభావిత ప్రాంతాలయ్యాయని తెలిపారు నగర కమిషనర్ ధ్యానచంద్ర. వరద ప్రభావానికి విజయవాడ నగరపాలక సంస్థలో ఉన్న ఐదు డ్రైనేజీ పంపింగ్ స్టేషన్లు, కేఎల్ రావు హెడ్ వాటర్ వర్క్స ( విజయవాడ నగరంలో త్రాగునీటి సరఫరా చేసే ప్రధాన హెడ్ వాటర్ వర్క్స ) వరద ప్రభావానికి పాడిపోయాయని అన్నారు. వెంటనే సిబ్బంది అప్రమత్తంగా ఉండటం వలన పాడైపోయిన డ్రైనేజీ పంపింగ్ స్టేషన్లు, కేఎల్ రావు హెడ్ వాటర్ వర్క్ లో ఉన్న ట్రీట్మెంట్ ప్లాంట్లను 24 గంటల్లో పునరుద్ధరించరని తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థలో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేయటంతో పాటు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేటట్టు వారి సమస్యలను పరిష్కరించేందుకు, ఫిర్యాదులకు హెల్ప్ లైన్ నెంబర్లు పెట్టడమే కాకుండా సామాజిక మాధ్యమం ద్వారా కూడా ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించమని అన్నారు. వరద ప్రభావితం ప్రాంతాల్లో ఉన్నవారికి ఆహారాన్ని ప్రత్యేకంగా బిఎంసి వారు 50 ట్రాక్టర్లతో ఆహారాన్ని అందించారని తెలిపారు. 230 ట్యాంకర్లతో త్రాగునీటి సరఫరాను నిత్యం వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు అందించారని అన్నారు కమిషనర్ ధ్యానచంద్ర. ట్రాక్టర్లు వెళ్లలేని చోట ట్రాక్టర్లు ఎక్కడైతే వెళ్తాయో అక్కడ వరకు ట్రాక్టర్లతో ఆహారాన్ని తీసుకువెళ్లి అక్కడ నుండి విజయవాడ నగరపాలక సంస్థ వారి ప్రత్యేక 11 మత్స శాఖ బోట్లలో ఆహారాన్ని తీసుకువెళ్లి అవసరమైన ప్రతి ఒక్కరికి అందేలా చూసామని అన్నారు. కొన్ని ప్రదేశాలలో బోట్లు కూడా వెళ్లలేని పరిస్థితి ఉన్నప్పుడు ప్రజలకు బోట్లపైన డ్రోన్లను పెడుతూ డ్రోన్ల సహాయంతో ప్రజలకు ఆహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దాదాపు ఆరు డ్రోన్లతో ప్రతి ఒక్కరికి ఆహారం చేరేటట్టు చూసుకున్నారు అంతే కాకుండా, శివారు ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు



హెలికాప్టర్ ద్వారా ఆహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ప్రజలనే కాకుండా మూగజీవులను కూడా కాపాడుకునేందుకు చర్యలు తీసుకున్నారు విజయవాడ నగరపాలక సంస్థ అని అన్నారు కమిషనర్ ధ్యానచంద్ర. ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ఉండేందుకు, దోమలను నియంత్రణకు డ్రోన్ల సహాయంతో ఎం ఎల్ ఆయిల్స్ స్ప్రే, ఫాగింగ్ చేస్తూ, ఆంటీ లార్వో ఆపరేషన్స్ తీసుకున్నట్లు తెలిపారు కమిషనర్ ధ్యానచంద్ర. 352 ఆయిల్ ఇంజన్స్ తో నిలువ ఉన్న వరద నీరును అధికారులు ఎప్పటికప్పుడు తీసివేయటమే కాకుండా 462 వాహనాలతో వరదల వల్ల పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ, చౌకింగ్ పాయింట్లో డీసిల్టింగ్ చేసుకుంటూ, వరదనీటి ప్రవాహానికి ఎటువంటి ఆటకం లేకుండా చర్యలు తీసుకున్నారన్నారు కమిషనర్ ధ్యానచంద్ర. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మున్సిపల్ మినిస్టర్ పొంగూరు నారాయణ సహకారంతో రాష్ట్రంలో ఉన్న ఇతర పురపాలక సంస్థల సహకారంతో 8973 ఉద్యోగస్తులు, కార్మికులతో విజయవాడ నగర పాలక సంస్థ దిగ్విజయంగా పారిశుధ్య నిర్వహణ పూర్తి చేసుకుంటుందని అన్నారు. 110 ఫైర్ ఇంజన్ల ద్వారా కేవలం విధులు మాత్రమే కాకుండా వరద ప్రభావితమైన ప్రజల ఇళ్లను కూడా కడిగేటట్లుగా పారిశుధ్య నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. విజయవాడకు ఇంతటి ప్రభావాన్ని చూపించిన బుడమేరు వరదలకు అంతకుమించి ఉద్యోగస్తుల, కార్మికుల ప్రతిభను చూపించి, వరద ప్రభావం నుండి సత్వరంగా కోలుకుంది అని అన్నారు. ప్రత్యేకించి వరద సమయంలో విజయవాడ నగరపాలక సంస్థకు సహకరించిన ప్రజలందరికీ కమిషనర్ ధ్యానచంద్ర కృతజ్ఞతలు తెలిపారు.



















### వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** మండలంలో బలుసుపాడు, తక్కెళ్ళపాడు గ్రామాలలో వరద బాధితులకు నిత్యావసరాల సరుకులను స్థానిక నేతలతో కలిసి బాధితులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన అన్నారు. ఇప్పటికే అధికారులు ముంపుకి గురైన బాధిత ఇళ్లను సర్వే చేసి నివేదిక తయారుచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, నియోజకవర్గ తెలుగు రైతు సంఘం అధ్యక్షులు కానూరి కిషోర్, తక్కెళ్ళపాడు గ్రామ సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావు, బలుసుపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పసుల నరసింహారావు, తక్కెళ్ళపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వసురాం, బలుసుపాడు మాజీ సర్పంచ్ చల్లా వరమ్మ, వల్లెపు శ్రీను, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

### వరద బాధితులకు నిత్యవసరాల సరుకుల కిట్లను అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైనటువంటి ప్రాంతాల వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆరు రకాల సరుకులను అందించే కార్యక్రమం చేపట్టింది. గురువారం పట్టణంలో కాకాని నగర్ యానాదుల కాలనీ వారికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదుగా బాధితులకు నిత్యవసరాల సరుకుల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ప్రభుత్వం చేతల ప్రభుత్వమే కానీ మాటల ప్రభుత్వం కాదన్నారు. వరద బాధితులకు సహాయం చేయడంలో మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ముందు టారని అన్నారు. వరద ముంపు కి గురైన ప్రాంతాలకు నిత్యావసర సరుకులు అందేవిధంగా మన ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్లు సామినేని మనోహర్, పేరం సైదేశ్వర రావు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### గర్భిణులకు, బాలింతలకు అవగాహన సదస్సు



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** మచిలీపట్నం ప్రాజెక్టు చిన్నాపురం సెక్టార్ పెద్ద యాదర గ్రామంలో సెప్టెంబర్ నెల పోషకాహారం మాసోత్సవం సందర్భంగా గర్భిణీలకు బాలింతలకు మూడు సంవత్సరాల వయసు గల పిల్లల తల్లులకు పోషకాహారాన్ని అందించటం వల్ల కలిగే లాభాలను దాని వల్ల ఉపయోగాలను సదస్సుకు హాజరైన వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రం పరిధిలో గర్భిణీలు బాలింతలు, చిన్న పిల్లల తల్లులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.కృష్ణకుమారి, మహిళా పోలీస్ బి రఘు రమ్య, ఎం పి హెచ్ డబ్ల్యు అంగన్వాడి వర్కర్స్ డి.శైలజ,సిహెచ్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఏపీ పోలీసు అకాడమీ కోసం స్థల పరిశీలన



**గన్నవరం, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ కోసం గన్నవరం మండలం, కొండపావులూరులో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్థల పరిశీలన చేశారు. గురువారం సాయంత్రం ఆయన జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు తో కలిసి కొండపావులూరు సర్వే నంబర్ 6 లో ఉన్న 42 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. గుడివాడ ఆర్డిఓ పి పద్మావతి, గన్నవరం తహసిల్దార్ శివయ్య తదితరులు కలెక్టర్ తో పాటు ఉన్నారు.

# రాష్ట్రానికి విఘ్నాలు తొలగి, అభివృద్ధి మెరవాలి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వినాయక చవితి మహోత్సవాలలో భాగంగా 45వ డివిజన్ షిరిడి సాయి బాబా మందిరంలో ఏర్పాటుచేసిన వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గురువారం లోక సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ దంపతులు లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్ మీడియాతో మాట్లాడుతూ.ఇటీవల సంభవించిన వరదల నుంచి ప్రజలందరూ కోలుకుని సుఖ సంతోషాలతో ఉండాలని, రాష్ట్రానికి సాధ్యమైనంత త్వరగా విఘ్నాలు తొలగి అభివృద్ధిలో పరుగులు తీయాలని ఆ వినాయకుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు గొర్రెపాటి గోపీచంద్ తెలిపారు. 74 ఏళ్ల వయస్సులోనూ రాష్ట్రం అభివృద్ధి కోసం, ప్రజల సమస్యలు తీర్చడం కోసం నవ యువకుడిగా శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆ గణనాథుడు మరింత శక్తి సామర్థ్యాలు ఇవ్వాలని ఆ గణపయ్యను వేడుకున్నారు. మరలా వచ్చే వినాయక చవితి ఉత్సవాల నాటికి ముఖ్యమంత్రి చంద్రబాబు తలపెట్టిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించామన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి ల సారథ్యంలో కృష్ణా జిల్లా కూడా మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళుతూ, రైతులకు మంచి దిగుబడులు, యువతకు మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిగేలా చూడాలని ఆ గణనాథుని కోరుకున్నాము అన్నారు.

లక్ష్మీ గణపతి హోమం జీవితంలో ఉన్నత ఆర్థిక స్థితిని పొందేందుకు, శక్తివంతం చేయడానికి సహాయపడుతుందని కావున లోక సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పి. వి. ఫణి కుమార్ దంపతులు వినాయక చవితి మహోత్సవాలలో ఇలాంటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గంజాల రవికుమార్, షిరిడి సాయిబాబా మందిరం నిర్వాహకుడు, వై. వెంకట శివ దుర్గాప్రసాద్, వేమూరి రామకృష్ణారావు, మోపర్తి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**నందిగామ, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నందిగామ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య అధ్యక్షత బీజేపీ పార్టీసభ్యత్వ నమోదు కార్యక్రమం పై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నందిగామ నియోజకవర్గ బిజెపి సభ్యత ఇంచార్జి పొరుగండి నరసింహారావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈనెల రెండో తేదీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొదటి సభ్యత నమోదు ఈ కార్యక్రమం ప్రారంభమైందని, ఈ సభ్యత నమోదు కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని పొరుగండి నరసింహారావు అన్నారు, ఆంధ్ర రాష్ట్రంలో ఈ నెల నాలుగో తారీఖు నుండి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి ఆదేశాల మేరకు నియోజకవర్గాల వారీగా మండలాల్లో గ్రామాలలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కార్యకర్తలు మొదలుపెట్టారని పొరుగండి నరసింహారావు తెలిపారు. భారతదేశం ప్రగతి పథంలో నడవాలంటే, రాష్ట్రాలో అభివృద్ధి, సంక్షేమం, ప్రజల వద్దకు చేర్చటం బిజెపి పార్టీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నందిగామ నియోజకవర్గంలోఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నాయకులు రాష్ట్ర ప్రగతికి బిజెపి కేంద్ర ప్రభుత్వం సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు, నియోజకవర్గంలో ప్రజలు కూడా బిజెపి సభ్యత నమోదు కు 8800002024 ఫోన్ నెంబర్ కు మిస్డ్ కాల్ చేసి మద్దతు తెలపాలని పొరు గండి నరసింహారావు కోరారు. నందిగామ నియోజకవర్గంలో బిజెపి సభ్యత పదివేలు దాటిందని ఈ సందర్భంగా నరసింహారావు తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి కో కన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్త సాంబశివరావు, బిజెపి జిల్లా కిసాన్మోర్చా ప్రధాన కార్యదర్శి రాపూరి రమేష్, బిజెపి నియోజకవర్గ సీనియర్ నాయకుడు పాటిబండ్ల జైపాల్, బిజెపి అధికార ప్రతినిధి బండార్ కేదార్నాథ్ శర్మ పాల్గొన్నారు.

### ఫ్యామిలీ పెన్షనర్ల పుట్టిన తేదీ నమోదు చేయాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఫ్యామిలీ పెన్షనర్ల పుట్టిన తేదీ నమోదు చేయాలని పలు విశ్రాంత ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు కోరారు. స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయంలో గురువారం విశ్రాంత ఉద్యోగుల సంఘ ప్రతినిధుల సమన్వయ సమావేశం జరిగింది. ఫ్యామిలీ పెన్షనర్ల పుట్టిన తేదీలు నమోదు కాని కారణంగా అనేకమంది అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ పొందలేక ఆర్థికంగా నష్టానికి గురవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ పెన్షనర్ల పుట్టిన తేదీ నమోదు చేయాలని, అందరికీ హెల్త్ కార్డులు పంపిణీ చేయాలని, 12వ పిఆర్సి అమలుకు ఆలస్యం అవుతున్న కారణంగా ఐఆర్ మంజూరు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి చేబ్రోలు ఆశీర్వాదం వినతి పత్రం ఎస్ టి ఓ లు బి రమేష్ కుమార్, డి శ్రీనివాసరావులకు అందజేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎస్ టి ఓ లు తెలిపారు. ఈ సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి ఏ శంకరరావు, జిల్లా సెక్రటరీలు బికె దుర్గారావు, ఎల్ వెంకటేశ్వరరావు, ఎం సత్యనారాయణ, టౌన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ముసలయ్య, నాగేంద్రరావు, స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ కృష్ణాజిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి రామస్వామి, ఏవీ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



### వరద బాధితులకు నిత్యవసర సరుకులు

**నందిగామ, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్:** కోనాయపాలెం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇళ్లలోకి నీరు చేరిన వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం వారు నిత్యవసర సరుకులు బియ్యం, ఆయిల్ ప్యాకెట్, కూరగాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు గుత్తికొండ కల్పనా రాంబాబు, గ్రామ సర్పంచ్ మార్తమూడి వెంక ట్రావమ్మ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొ న్నారు. ఇళ్లల్లోకి నీరు చేరి నష్టపోయిన వారికి సహాయం అందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కృషి చేసిన గ్రామ నాయకులకు ఈ సందర్భంగా అందరూ అభినందనలు తెలియజేశారు.

# ఎస్సీ కాలనీలో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో అన్నదానం



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** మండలంలోని బూదవాడ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వలన గ్రామంలోని విపరీతమైన నష్టం వాటిల్లింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామములోని ఎస్సీ కాలనీలో గురువారం సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.కమల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వరదలకు పాలేరు పొంగిపొర్లి ఎస్సీ, ఎస్టీ కాలనీలలో వరదల వలన అనేక నష్టం వాటిల్లింది అన్నారు. ఈ వరదలలో ఇళ్లలో సామాన్లు, సరుకులు వరదలు కొట్టుకుపోయాయని దీంతో ప్రజలు సర్వం కోల్పోయారన్నారని దీనితో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టినట్టు ఆమె తెలిపారు. వరదకు గురైన ప్రాంతాలను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రతి కుటుంబానికి 50 వేల రూపాయలు, 50 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేయాలి అన్నారు. అంతే కాకుండా ఎలక్ట్రానిక్ వస్తువులు ఈ వరదల్లో దెబ్బతిన్నాయని వాటికి మరమ్మతులు, బైక్ రిపేర్లను ఉచితంగా చేయించాలని, వరద బాధిత ప్రాంతాలలో రెండు నెలలపాటు డ్వాక్రా, బ్యాంకు రుణాలను కట్టకుండా ఉండేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించాలన్నారు. వరదకు కొట్టుకుపోయిన రోడ్లను తక్షణమే మరమ్మతులు చేయించాలని, ఆయా ప్రాంతాల్లో బురదను శుభ్రపరచాలని కోరారు. వరదల వలన పాలేరు నుండి రానున్న కాలంలో మరింత నష్టం జరిగే అవకాశం ఉందని తక్షణమే బూదవాడ, రెడ్యానాయక్ తండ గ్రామాలకు ఇరువైపులా రిటర్నింగ్ వాల్ నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోట రవికుమార్, కోట కృష్ణ, దంతాల నరేంద్ర, బాలు, బూచమ్మ రామకృష్ణ ఫేక్ బడే మియా, గ్రామ మాజీ సర్పంచ్ బాబురావు, తెలుగుదేశం పార్టీ నాయకులు గడ్డం ఏసుబాబు, సిఐటియు నాయకులు కే గోపాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి గోపి నాయక్, ఆశా వర్కర్లు దుర్గ భవాని, ఎం వెంకటరమణ, ఎస్ శారద, బేబీ రాణి, వీరమ్మ, కె అనిత, ఎన్ ముత్యాలు, ఎం పద్మ, డి సుధారాణి, అంగన్వాడి వర్కర్ యూనియన్ నాయకులు పి సుశీల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి ఎలకమ్మ, ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికురాలు శాంత తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికహారం మాసోత్సవాలలో గోపు సత్యనారాయణ

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** గురువారం కృష్ణాజిల్లా మచిలీపట్నం మండలం కానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన "పౌష్టికహారం మాసోత్సవాలు", "శక్తి పథకం కింద 100 రోజుల ప్రత్యేక అవగాహన" కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్పట్నుండే పౌష్టిక ఆహారం తీసుకుంటానే తర్వాత కూడా మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. చిన్నపటినుండే ఏదీపడితే అది తినకుండా ప్రణాళికబద్ధంగా పౌష్టిక ఆహారం తీసుకుంటేనే మన శరీరానికి కావాల్సినవి పోషకాలు అన్ని సమాకూరుతాయన్నారు.అదే విధంగా పాఠశాల స్థాయి వయస్సులోనే ఆడపిల్లలకు శారీరక మార్పులు సంభవిస్తాయని, "గుడ్ టచ్ -బాడ్ టచ్" వీటిపై అవగాహన తెచ్చుకోవాలన్నారు.ఏమైనా సమస్యలు వస్తే పేద్దవారికి కానీ లేదా 100 కి ఫోన్ చేస్తే డైరెక్టుగా పోలీస్ వారికీ గాని తెలపలన్నారు.6-9 తరగతి పిల్లలకు పౌష్టిక ఆహార పాకెట్లను, సప్లీమెంట్స్ ను అందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్,శక్తి ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, చీటికీనేటి అయ్యప్ప, బోలిశెట్టి నాని,వీర చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి మున్సిపల్ చైర్మన్ రాజీనామా టీడీపీలో చేరిక



**జగ్గయ్యపేట,సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** పట్టణంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, 31 వ వార్డు కౌన్సిలర్ గింజపల్లి వెంకట్రావు లు వైఎస్ఆర్సిపి పార్టీకి రాజీనామా చేయడం జరిగింది. గత మున్సిపల్ ఎన్నికల్లో వైస్సార్సిపి మున్సిపల్ చైర్మన్ పదవిని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అడ్డదారిలో కైవసం చేసుకున్నారనే వార్తలు అప్పట్లో సంచలనం సృష్టించిన విషయం విధితమే.రాష్ట్ర రాజకీయాలు మారిన సమీకరణల్లో కూటమి పార్టీ అనూహ్య విజయం సాధించిన విషయం తెలిసినదే.కురిసిన భారీ వర్షాలకు వరదలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేసినా డెబ్బై పదుల వయసులో పది రోజులు వరదల్లో చిక్కుకున్న ప్రజలను పరామర్శిస్తూ ప్రజల్లో ఉంటూ నేనున్నాను అనే భరోసా ఇచ్చిన నారా చంద్రబాబు నాయుడు ఓర్పు,పట్టుదల, కృషికి ఆకర్షితులై వైస్సార్ సిపి వీడి జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీరఘురాం, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో శుక్రవారం నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్ గింజపల్లి వెంకట్రావు ప్రకటించారు..

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఏకత్వ విద్యార్థులు ఎంపిక




**నందిగామ, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్:** వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిపాటి వెంకట లోహిత్, కనకపుడి అభిషేక్, తాళ్ల లోహితాశ్వ, సురవరపు శ్రీమంత్ రెడ్డి రాష్ట్రస్థాయి యోగాసనా పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యవతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సూర్యవతి మాట్లాడుతూ గత నెలలో విజయవాడ నగరంలోని వివేకానంద పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి యోగాసనా పోటీలలో ఉత్తమ ప్రజల కనపర్చి విజేతలుగా నిలిచారని అన్నారు. వీరు సెప్టెంబర్ 14, 15 తేదీలలో విశాఖపట్నం జిల్లాలోని భీమిలిలో జరగబోయే రాష్ట్రస్థాయి యోగాసన పోటీలకు జిల్లా జట్టుకి ప్రాతినిధ్యం వహిస్తున్నారని అన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ మనోజ్ అమరనేని మాట్లాడుతూ తమ పాఠశాల యొక్క ఉద్దేశం విద్యార్థినీ విద్యార్థులకు చదువు చెప్పడం ఒకటే కాదని విద్యార్థులలో అంతర్లీనమైన వివిధ రకాల ప్రతిభను వెలికి తీసి వారిని అన్ని రంగాలలో ప్రోత్సహిస్తామని, విద్యార్థులు చిన్న వయసు నుండి అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. అలాగే వీరికి ఉత్తమ శిక్షణ ఇచ్చి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న వ్యాయామ విద్య విభాగాధిపతి విజయ్ కుమార్ గోగులమూడిని ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సింధూర అమరనేని, వైస్ ప్రిన్సిపల్ ఐశ్వర్య సాంబశివన్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబద్ధత గల నాయకుడు ఏచూరి




**చల్లపల్లి మేజర్ న్యూస్ :** నిబదత గల నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్ర నాధ్ బెనర్జీ నివాళులర్పించారు. చల్లపల్లిలోని ప్రధాన సెంటర్లో గురువారం సాయంత్రం వామపక్షాల ఆధ్వర్యంలో ఏచూరి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్రనాధ్ బెనర్జీ మాట్లాడుతూ పార్లమెంటులో వామపక్షాల తరుపున ప్రజావాణి వినిపించిన మహా నాయకుడని కొనియాడారు., ఎన్నికల ముందు ఇండియా కూటమి ఏర్పాటు చేయటంలో ప్రధాన పాత్ర పోషించారనిపేర్కొన్నారు. తొలుత ఏచూరి చిత్ర పటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సిద్దాబత్తుల బాలయ్య, సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సిపిఎం సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, మహమ్మద్ కరీముల్లా, దేవు రామలక్ష్మి, నంద్యాల ప్రభు, కలపాల దానయ్య, దేవు నాగేశ్వరరావు, మునిపల్లి సోమేశ్వర రావు, వెనిగళ్ళ వసంతరావు యడ్లసుబ్బారావు,, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీర్ రిజ్వాన్, సిపిఐ ఎంఎల్ నాయకులు ఈపూరి రాంబాబు,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పరుచూరి జనార్ధన్,, విశ్రాంత ఉద్యోగి ఆదినారాయణ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## పారిశ్రామికవేత్త విక్కుర్తి పుట్టినరోజు వేడుకలు

### అనాథాశ్రమంలో అన్నదానం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు చల్లపల్లి సీయోను వృద్ధాశ్రమంలో ఘనంగా జరిగాయి. అనాధ వృద్ధుల నడుమ శ్రీనివాసరావు పుట్టినరోజు కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు విక్కుర్తి శ్రీనివాసరావు అన్నదానం చేశారు. చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, ఆశ్రమ నిర్వాహకులు శీలం భాస్కరరావులు శ్రీనివాసరావును దుస్సాలువాతో సత్కరించారు. జనసేన మండల నాయకుడు ఉరిమి మణికాంత్ స్థానిక యువకులు విక్కుర్తి శ్రీనివాసరావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నారాయణరావు నగర్ మసీద్ కమిటీ అధ్యక్షులు షరీఫ్,వేముల హరికృష్ణ, బర్మా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి నేటితరం నాయకులకు ఆదర్శనీయులు



**నూజివీడు, మేజర్ న్యూస్:** నూజివీడు పట్టణంలోని చిన్నగాంధీ బొమ్మ సెంటర్ లో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి గురువారం నివాళి అర్పించారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నూజివీడు డివిజన్ కార్యదర్శి జి రాజు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన సీతారాం ఏచూరి నేటితరం నాయకులకు ఆదర్శనీయులన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక వర్గాల సమస్యల కోసం అనునిత్యం పోరాడిన కాకలుతీరిన కమ్యూనిస్టు యోధునిగా కామ్రేడ్ సీతారాం ఏచూరి జాతీయస్థాయి ఖ్యాతి పొందిన నాయకుడిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎన్ ఆర్ హనుమాన్లు, సిపిఎం కమిటీ సభ్యులు నండూరి పద్మాంజలి, మరియదాసు, అబ్బదాసరి వసంత రావు, వీరన్న, నాని తదితరులు పాల్గొన్నారు.

### టీం తంగిరాల ఆధ్వర్యంలో

## ఘనంగా గణేష్ నిమజ్జనం

### లడ్డు పాట దక్కించుకున్న అమ్మినేని జ్వాలా ప్రసాద్



**నందిగామ, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్:** పట్టణంలో టిడిపి కార్యాలయంలో టీం తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నాలుగో వార్షికోత్సవం గణేశునికి గత ఆరు రోజులుగా ప్రత్యేక పూజలతో, సాంప్రదాయ బద్ధంగా ఘనంగా అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం రాత్రి డప్పు వాయిద్యాలతో, మహిళల కోలాటం, భారీ బాణాసంచాతో, టిడిపి శ్రేణుల ఉత్సాహంతో సందడిగా నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. ఈ ర్యాలీలో పూలతో డెకరేషన్ చేసిన ఎన్టీఆర్ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టిడిపి తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాదు 30 వేల రూపాయలకు లడ్డు వేలం పాట, తెలుగు మహిళ నాయకులు కంసాని సుగుణ 15 వేల రూపాయలకు హుండీ వేలం పాటను తగ్గించుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు, టీం తంగిరాల సౌమ్య సభ్యులు, తెలుగు యువత తదితరులు పాల్గొన్నారు.

# సెక్రటరీలతో పాటు బైకు మీద ప్రయాణించి, పారిశుధ్య నిర్వహణపై ఆకస్మిక తనఖీ

## వ్యర్థాలను సత్వరమే తీసేయాలి : కమిషనర్ అధికారులకు ఆదేశాలు







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** సెక్రటరీలతో పాటు బైకు మీద ప్రయాణించి, పారిశుధ్య నిర్వహణపై ఆకస్మిక తనఖీ నిర్వహించిన విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పారిశుద్ధ్య నిర్వాహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని వ్యర్థాలను తరగతిని తీసేయాలని వరద ప్రభావిత ప్రాంతాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా వరద ప్రభావిత ప్రాంతాలైన గుణదల, సింగనగర్, శాంతినగర్,సన్రైజ్ కాలని, పాత రాజరాజేశ్వరి పేట, కొత్త రాజరాజేశ్వరి పేట, పైపులు రోడ్డు, ప్రకాష్ నగర్, రాజీవ్ నగర్, రామరప్పాడు, కండ్రిక, వాంబే కాలనీ, ఉడా కాలనీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో కమిషనర్ ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరుగుతుందా లేదా పారిశుద్ధ్య కార్మికులు, వ్యర్థాలను సరిగా తీస్తున్నారా లేదా, వరద ప్రభావిత ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ ఎలా జరుగుతుంది, లాంటి విషయాల పైన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడున్న ఇతర పురపాలక సంస్థల నుండి వచ్చిన పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడి, వాళ్లకు విజయవాడ నగరపాలక సంస్థలో కల్పిస్తున్న వసతులు ఎలా ఉన్నాయి, భోజన సదుపాయాలు ఎలా ఉన్నాయి సమయానికి అందుతున్నాయా లేదా అన్న వాటి గురించి కనుక్కున్నారు. తన పర్యటనలో కండ్రికలో ప్రజలు నీటి సరఫరా పై, తమ సమస్యను కమిషనర్‌కి తెలుపగా, వెంటనే తగు చర్యలు తీసుకొని వాళ్లకి నీటి సరఫరా సత్వరమే అందేటట్టు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.



# చేనేత కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**పెడన మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాలవల్ల చేనేత మగ్గంగోతులలో భారీగా నీరుచేరడంతో చేనేత కార్మికులకు పనిలేక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని, చేనేత కార్మికుల దీనస్థితిని కలనేత చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు బూసం లోకనాథరావు జి యం కె ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గుబ్బల ప్రసాద్ వారి దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి కార్మికులకు ఆదుకున్నారని తెలిపారు. ఈ మేరకు జి ఎం కె చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మీరా కుమార్ దృష్టికి తీసుకు వెళ్ళటం జరిగిందని తెలిపారు. దీంతో తెలంగాణ రాష్ట్ర శెట్టి బలిజ సంఘం అధ్యక్షులు, జి ఎం కె చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అయిన మీరా కుమార్ జన్మదిన సందర్భంగా చేనేత కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లోకనాథరావు మాట్లాడుతూ చేనేత కార్మికులు కష్టాల్లో ఉన్నారని తెలిపిన వెంటనే స్పందించి మీరా కుమార్ జన్మదిన సందర్భంగా గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో సుమారు 125 మంది చేనేత కార్మిక కుటుంబాలకు 90 వేల రూపాయల విలువచేసే నిత్యవసర సరుకులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి.యం.కె.ఛారిటబుల్ ట్రస్ట్ కార్యనిర్వాహక అధ్యక్షుడు వాసంశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి పిల్లా నాగబాబు, సభ్యులు సాల్మన్ దొర,గుత్తుల వాసు, గబ్బల సూర్యచంద్రరావు, నరేష్, శివ పాల్గొని ట్రస్టు తరపున కప్పలదొడ్డి చేనేత కార్మికులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తగా శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల పెడన లైబ్రరీసైన్స్ అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి వ్యవహరించారని తెలిపారు. అనంతరం ట్రస్టు సభ్యులకు చేనేత కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జియంకె ట్రస్ట్ సభ్యులు, పేరిశెట్టి నాగరవి, బూసం లోకనాధరావు, బుసం శ్యామలరావు,సోము, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ఈనెల 17 నుండి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో సంభవించిన వరదలు, స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ కలెక్టరేట్ నుండి సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో కృష్ణానది, బుడమేరు వరదలు కారణంగా ముంపునకు గురైన ప్రాంతాలు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నాయని, తాగునీరు కలుషితమై సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, కావున గ్రామాల్లో పట్టణాల్లో పారిశుధ్యంపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఇందుకు అనుగుణంగా జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించుటకు జిల్లాస్థాయి స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వభావ్ స్వచ్ఛత-సంస్కార్ స్వచ్ఛత ముఖ్యాంశంగా ఈ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎక్కువగా చెత్త పోగయ్యే బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తద్వారా ఆరోగ్యకరమైన పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలన్నారు. పబ్లిక్ ప్రదేశాలు, ఆఫీసులు, విద్యాసంస్థలు, బస్టాండ్లు రైల్వేస్టేషన్ల వంటి ప్రజా రవాణా హబ్స్, టూరిజం ప్రదేశాలు వంటి చోట్ల సామూహిక స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్వయ స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. నిర్వహించిన కార్యక్రమాలు వివరాలు స్వచ్ఛతాహి సేవ పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి పరిష్కరించుకొని స్వచ్ఛభారత్ దివస్ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని, సఫాయి మిత్రలను సత్కరించాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ ఆనంద్ కుమార్, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి శివప్రసాద్, సివిల్ సప్లై డి ఎం తోట సతీష్ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

## వైఎస్.షర్మిలను కలిసిన కాంగ్రెస్ నేత సుబ్రహ్మణ్యం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలిసెల సుబ్రహ్మణ్యం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.. ముఖ్యంగా పెనమలూరు నియోజకవర్గంలో అన్ని మండల గ్రామాల కమిటీలు వేసి పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయాలని వెలిసెల సుబ్రహ్మణ్యంకు సూచించారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసే జయంతో ముందుకు సాగుతామని రాష్ట్రంలో షర్మిల రెడ్డి ముఖ్యమంత్రిగా చేయటమే తమ లక్ష్యమని సుబ్రహ్మణ్యం తెలియజేశారు.. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా గొల్లు కృష్ణని నియమించడం పట్ల షర్మిల రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతులకు నష్టపరిహారం నమోదు చేయాలి




**నందిగామ, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ :** నీట మునిగిన పంట పొలాలను మాన్యువల్ గా నమోదు చేయాలని తోట రావులపాడు ఆర్.బి.కె వద్ద ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల ఏరులు,నదులు పొంగి వరదలు వచ్చిన సందర్భంలో రైతుల పంట పొలాలు మునిగి తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం నష్టపోయిన పంట పొలాలను ఎన్యుమరేషన్ చేయమని ఆదేశాలు జారీ చేసినా గాని ఆచరణలో ఈ క్రాప్ నమోదు కానీ నీట మునిగిన పంట పొలాలు ప్రభుత్వం విడుదల చేసిన ఎన్యుమరేషన్ వెబ్ ఆప్షన్ లో నమోదు కావడం లేదు. ఈ క్రాపు నమోదయి ఉంటేనే న్యూమరేషన్ వెబ్ ఆప్షన్ లో నమోదవుతున్నాయి. వాస్తవంగా గ్రామాలలో 30% మాత్రమే ఈ క్రాపు నమోదయి ఉన్నాయి కావున ఎన్యుమరేషన్ వెబ్ ఆప్షన్ తో సంబంధం లేకుండా మాన్యువల్ గా నీట మునిగిన రైతుల పంట పొలాలను యెన్యుమారేషన్ చేసి పంట నష్టపరహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి నాసరయ్య, ఇరుకులపాటి రంగారావు, ములకలపల్లి శేషయ్య, తొండపు వెంకటేశ్వర్లు, ములకలపల్లి వెంకటేశ్వరరావు, గూడూరు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలలో డాక్టర్ గీతా బాయి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం మచిలీపట్నంలో వినాయక చవితి సందర్భంగా నవరాత్రులు భాగంగా ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గీతాబాయి, డిస్టిక్ టిబి కంట్రోల్ అధికారి, సిబ్బంది పూజా కార్యక్రమంలో పాల్గొని సిబ్బందికి, భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు.


విలేకరులు కావలెను

సూర్య దినపత్రిక నందు

కంచికచర్ల, చందర్లపాడు,

ఇబ్రహీంపట్నం, వీరులపాడు మండలాల్లో

పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999